తహసీల్దార్ మీరాబాయికి ఉత్తమ ఉద్యోగి అవార్డు

అంబర్‌పేట: ప్రజలకు ఉత్తమ సేవాలు అందించిన అంబర్‌పేట తహసీల్దార్ మీరాబాయి ఆదివారం ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఆమెకు ఉద్యోగి అవార్డు అందజేశారు.

పేదలను ఆదుకునేందుకు వైశ్యులు ముందుండాలి

కాచిగూడ: పేదలను ఆదుకునేందుకు వైశ్యులు ముందుండాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ కోరారు. ఆదివారం కాచిగూడలోని వైశ్య హాస్టల్‌లో అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైశ్యులు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్నారు. వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ స్ఫూర్తితో వైశ్యులు సమాజాభివృద్ధికి తమవంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ ధనుంజయ్, కార్యదర్శి విశ్వనాథం నాగేశ, రవిప్రసన్నకుమార్, రాజేశ్వర్ రావు, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలి

ముషీరాబాద్: ఆర్యవైశ్యులు వ్యాపారానికే పరిమితం కాకుండా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాణించాలని అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ముషీరాబాద్ ఆర్యవైశ్య హాస్టల్‌లో యూపీఎస్సీ ప్రిలిమ్స్‌కు సన్నద్ధమవుతున్న హరి, శ్రీనిధి, స్వామి తదితరులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ నాయకులు గంజి రాజమౌళి గుప్తా, రమేష్‌గెల్లీ, నాయకులు సత్తయ్య, కృష్ణమూర్తి, ప్రభాకర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ముషీరాబాద్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని బీఆర్‌ఎస్ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్‌లోని ఇండోర్ స్టేడియంలో రోటరీ క్లబ్, మా ఈఎన్‌టీ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దీన్‌దయాల్‌రెడ్డి సహకారంతో జరిగిన కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్, శ్రీధర్‌గౌడ్, బల్లా ప్రశాంత్, బల్వంత్, మేరీ, జావిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సత్యనారాయణ మృతి తీరని లోటు

కాచిగూడ: సీనియర్ పాత్రికేయుడు, ఉద్యమ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలియజేసింది. దశాబ్దాల పాటు జర్నలిస్టుల సమస్యలపై మెతుకు సీమ వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంలో సత్యనారాయణ పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరేళ్ల ఎమ్మెల్సీ పదవిని ఆరు నెలల్లోనే త్యాగం చేసిన ఘనత సత్యనారాయణకే దక్కిందన్నారు. సత్యనారాయణ మరణం జర్నలిస్టులకు తీరని లోటని అన్నారు.

అంబేడ్కర్ కళాశాలలో పరేడ్



జాతీయ జెండాలతో చిన్నారులు

సెల్యూట్ చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు


ఘనం.. గణతంత్రం

రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని ఆదివారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్లలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, కూడళ్లు, వివిధ పార్టీల కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, యూనివర్సిటీలు, కాలనీలు, బస్తీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.
ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం అమలులోకి రావడంతో భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిందని వక్తలు అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, స్వాతంత్ర్య పోరాట యోధుల ఆలోచనలను మనలో నింపుకుని దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. – ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం

మదినిండా..

బాగ్‌అంబర్‌పేటలో.. ఎమ్మెల్యే కాలేరు

మువ్వన్నెల జెండా

అంబర్‌పేట డివిజన్‌లో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్


గోల్నాక డివిజన్‌లో గణతంత్ర వేడుకల్లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్


హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసం ఎదుట జాతీయ జెండాను ఎగరవేస్తున్న బండారు విజయలక్ష్మి


పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో మెడికల్ ఆఫీసర్ డా. మనోజ్‌రెడ్డి


ఓబీసీ మోర్చా జాతీయ నాయకుడు పూస రాజు ఆధ్వర్యంలో..


గోల్నాకలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


బాగ్ అంబర్‌పేటలోని సీఈ కాలనీలో గణతంత్ర వేడుకల్లో కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డి


పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..


ముషీరాబాద్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


కాచిగూడ హిందూ శ్మశానవాటిక వద్ద జెండాకు వందనం చేస్తున్న అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్


అంబర్‌పేటలో మున్సిపల్ వార్డు కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో డీఎంసీ మారుతీ దివాకర్


బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్


బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి


వీఎస్‌టీ యూనియన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు జి. సంజీవరెడ్డి


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ మల్లికార్జున్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి


కార్మికశాఖ కమిషనర్ కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ సంజీవ్‌కుమార్


కాచిగూడ వైశ్యహాస్టల్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నల్లకుంటలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టీపీసీ ఓబీసీ విభాగం వైస్‌చైర్మన్ కట్టెల సుభాష్, టీపీసీసీ కార్యదర్శి జ్యోతియాదగిరిగౌడ్


బ్రాహ్మణ హాస్టల్‌లో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ఎన్. కిషన్‌రావు


వేడుకల్లో నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు


సుందరయ్యపార్కులో జెండాను ఆవిష్కరిస్తున్న పీవీ నిరంజన్‌రెడ్డి


గాంధీనగర్ డివిజన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ పావని


దోమలగూడలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ జి. రచనశ్రీ


ఇందిరాపార్కు చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కవాడిగూడ బీజేపీ అధ్యక్షుడు దిలీప్

దేశ భవిష్యత్ యువతదే..

దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలంటే యువత తోడ్పాటు అవసరం

నల్లకుంట: ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో యువత జనాభా అధికంగా ఉందని, అదే మన దేశానికి బలమని ఓయూ విశ్రాంత ఎగ్జామినేషన్ కంట్రోలర్ ప్రొఫెసర్ డి. బాబురావు పేర్కొన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు. ప్రధాని మోదీ కలలు కన్నట్లు దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలంటే యువత కీలక పాత్ర పోషించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆదివారం న్యూ నల్లకుంటలోని బ్రాహ్మహణ విద్యార్థి వసతి గృహం గ్రంథాలయం హాల్‌లో విద్యార్థులకు మోటివేషనల్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రొ. బాబురావు మాట్లాడుతూ.. రిజర్వేషన్ల కారణంగా ప్రతిభావంతులైన పేద బ్రాహ్మణ విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ప్రతిభావంతులైన పేద బ్రాహ్మణ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు దాతల సహకారంతో బ్రాహ్మణ హాస్టల్‌లో వసతి కల్పిస్తున్నామని అన్నారు. ఇక్కడ ఉండి విద్యాభ్యాసం పూర్తి చేసుకుని జీవితంలో స్థిరపడిన విద్యార్థులు మరికొందరు పేద


మాట్లాడుతున్న విశ్రాంత ప్రొఫెసర్ డి.బాబురావు

విద్యార్థులకు చేయూతను అందించేందుకు ముందుకు రావాని పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మోహన్‌రావు వసతి గృహానికి తన వంతుగా రూ.50వేల విరాళం అందజేశారు. అలాగే ప్రముఖ సంఘ సేవకుడు ఎస్. శివాజీ కొన్ని వేద గ్రంథాలను హాస్టల్ గ్రంథాలయానికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం ట్రస్ట్ అధ్యక్షుడు మంత్రి రామారావు, కోశాధికారి కె.సురేష్‌చందర్‌రావు, పూర్వ కోశాధికారి ఆర్ ఎస్‌కే. భూపాల్‌రావు, హాస్టల్ కార్యదర్శి బి.వేణు గోపాల్‌రావు, హాస్టల్ వార్డెన్ ప్రకాశ్‌రావు, ఇతర సభ్యులు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

వీఎస్‌టీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

వీఎస్‌టీ యూనియన్ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: నగరంలో ప్రతిష్టాత్మకమైన వాజీద్ సుల్తానా టుబాకో (వీఎస్‌టీ) కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం వీఎస్‌టీ యూనియన్ కార్యాలయంలో నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కార్మికులు కంపెనీకి వెళ్లడానికి ఏసీ బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం మంచి వేతన ఒప్పందంతో పాటు నాలుగు బెనిఫిట్స్ కల్పిస్తామని పేర్కొన్నారు. కొత్తగా ఉద్యోగ నియామకాలలో రిటైర్డ్ ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె. రాజు, ఎల్‌డీ పాల్, శ్రీనివాస్‌యాదవ్, కృష్ణారెడ్డి, నగేష్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్‌డీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

కాచిగూడ: రాజ్యాంగ స్ఫూర్తిని పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కాపాడాలని బడుగు, బలహీన వర్గాల ఐక్యవేదిక ప్రతినిధులు కేపీ మురళీకృష్ణ, ఎంబీ కిషోర్‌కుమార్, కుర్మ భిక్షపతి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఐక్యవేదిక ఆధ్వర్యంలో రత్నానగర్ నుంచి బర్కత్‌పుర చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బర్కత్‌పురలో వారు మాట్లాడుతూ.. బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం రచించి దేశానికి దిశానిర్దేశం చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కులమతాలకు అతీతంగా సమాన హక్కులు ఉండాలనే ఉద్దేశంతో లిఖించిందే రాజ్యాంగమని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి ఎక్కడ కనబడటం లేదన్నారు. భవిష్యత్ తరాలకు స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని అందించాలన్నారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే నేడు గణతంత్ర దినోత్సవం జరుపు


బర్కత్‌పురలో ర్యాలీ నిర్వహిస్తున్న బడుగు, బలహీన వర్గాల ఐక్యవేదిక ప్రతినిధులు

కుంటున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన విధులను పౌరులు బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రాన్ని కరెన్సీపై ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, లాలయ్యగౌడ్, పాత కోటి మహేష్, కప్పుల శ్రీనివాస్, వెంకటేష్, కిరణ్, వినోద్, బంటు సురేందర్, శ్రీను, లక్ష్మీ నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం


శ్రీరమణ చౌరస్తాలో అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న వీహెచ్

అంబర్‌పేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం కోసం అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే రక్షణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంభూల శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మణ్‌యాదవ్, తొలుపునూరి కృష్ణగౌడ్, కమిటీ నాయకులు కుటుంబ రాజేశ్వరరావు, ప్రభాకర్, కోటం అనిల్, బాల్‌రాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ గ్రంథం.. మన భారత రాజ్యాంగం

సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: భారతీయులు అందరూ సమానులేనని నిర్దేశించి చెప్పిన న్యాయ గ్రంథం మన భారత రాజ్యాంగమని అని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దాశరథి థియేటర్స్ ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ... రాజ్యాంగ ప్రవేశిక అందరికీ అర్థమయ్యేలా తాను పాటగా రాయనున్నట్లు చెప్పారు. రెండేళ్లుగా దాశరథి ఫిలిం సొసైటీ షార్ట్ ఫిలిమ్స్‌ను ప్రదర్శిస్తూ గొప్ప సామాజిక సేవా చేస్తోందని ప్రశంసించారు. ఒక పాఠశాల, రెండు కళాశాలలు స్థాపించి వేలాది మంది పేద విద్యార్థులకు బంగారు బాట చూపెట్టిన పాలెం


దాశరథి థియేటర్ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న సుద్దాల అశోక్‌తేజ

సుబ్బయ్య బయోపిక్‌కు తాను ఉచితంగా పాట రాస్తానని హామీ ఇచ్చారు. ఎస్‌వీకే కార్యదర్శి వినయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాడబూసి శ్రీధరాచార్యులు, దాశరథి ఫిలిం సొసైటీ కార్యదర్శి బీడీఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 1వ తేదీలోగా అంబర్‌పేట ఎస్టీపీ పూర్తి

సాక్షి,సిటీబ్యూరో: అంబర్‌పేట్ ఎస్టీపీ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన మార్చి 1వ తేదీలోగా పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఈడీ మాయంక్ మిట్టల్‌తో కలిసి ఎస్టీపీని సందర్శించారు. ఎస్టీపీ నిర్మాణ స్థితిగతులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సివిల్ పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఎలక్ట్రో మెకానికల్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రెండు బేసిన్ల డ్రై రన్ కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎస్టీపీకి విద్యుత్ సరఫరాకు సంబంధించిన విద్యుత్ స్తంభాల నిర్మాణం 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అంతర్గత రహదారులు, పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎస్టీపీ ప్రాంగణంలో సుందరీకరణ, గార్డెనింగ్ పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్టీపీ డివిజన్ 1 జీఎం, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎస్టీపీని పరిశీలిస్తున్న దృశ్యం